## హయత్‌నగర్ ఉప కమిషనర్‌కు పదోన్నతి



ఉప కమిషనర్ తిప్పర్తి యాదయ్యను సన్మానించిన మున్సిపల్ అధికారులు, సిబ్బంది

ఎల్బీనగర్, ఏప్రిల్ 19: స్పెషల్ గ్రేడ్ మున్సిపల్ కమిషనర్‌గా పనిచేస్తున్న హయత్‌నగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ డాక్టర్ తిప్పర్తి యాదయ్య సెలక్షన్ గ్రేడ్ మున్సిపల్ కమిషనర్‌గా పదోన్నతి పొందారు. మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ , అర్బన్ డెవలప్మెంట్ వారు యాదయ్య పదోన్నతి పొందినట్లు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా వివిధ ఉద్యోగ సంఘాల నాయకులు , హయత్ నగర్ సర్కిల్ అధికారులు, సిబ్బంది డాక్టర్ తిప్పర్తి యాదయ్యని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ దినేష్‌సింగ్, సూపరింటెండెంట్లు మహేందర్, విక్రమ్, సుధాకర్ రావు, టాక్స్ ఇన్‌స్పెక్టర్లు, బిల్ కలెక్టర్లు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు మండలంలో విద్యుత్ సరఫరా బంద్

కందుకూరు, ఏప్రిల్ 19: మండలంలో నేడు విద్యుత్ సరఫరా నిలిపి వేసినట్లు విద్యుత్ ఏఈ వేణుగోపాల్ రెడ్డి తెలిపారు.శనివారం ఆయన మండల కేంద్రంలో మాట్లాడుతూ, కొత్తగూడ గ్రామపంచాయతీలో ఏర్పాటు చేసే మండల నూతన 132 కేవీ విద్యుత్‌కు లైన్లు వేయడానికి గాను ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తునట్లు ఆయన తెలిపారు. మండల పరిధిలోని 35 గ్రామపంచాయతీలతో పాటు అనుబంధ గ్రామాల్లో వ్యవసాయానికి విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు తెలిపారు. ప్రజలు, రైతులు సహకరించాలని కోరారు.

## ఉద్యోగ విరమణ



ప్రధానోపాధ్యాయుడు విజయేందర్ రెడ్డి దంపతులను సన్మానించిన దృశ్యం

ఎల్బీనగర్, ఏప్రిల్ 19: కొత్తపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కోమటిరెడ్డి విజయేందర్ రెడ్డి పదవీ విరమణ అభినందన సభ ఘనంగా జరిగింది. ఈసమావేశం లో మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా విద్యాధికారి విజయ కుమారి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ, విజయేందర్ రెడ్డి నాలుగు దశాబ్దాల కాలం విద్యార్థులకు ఎనలేని సేవలు చేశారన్నారు. ఈ సమావేశానికి అధ్యక్షుడిగా ఈ. కృష్ణారెడ్డి వహించగా, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, అమ్మదశ కమిటీ చైర్మన్ సమక్షంలో పదవీ విరమణ సభ ఘనంగా నిర్వహించారు.

# గ్రామాల అభివృద్ధికి కృషి: సబితా ఇంద్రారెడ్డి

కందుకూరు, ఏప్రిల్ 19: గామాలు అభివృద్ధి కృషి చేస్తానని మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి తెలిపారు .మండల పరిధిలోని దెబ్బడగూడ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ ద్యారంగుల జంగయ్య ఆధ్వర్యంలో గ్రామస్తులతో కలిసి శుక్రవారం ఆమెను కలిసి గ్రామానికి వెళ్లే రోడ్డు పూర్తిగా అధ్వానంగా తయారై, గుంతలు ఏర్పడి వెళ్లడానికి ఇబ్బందులు పడుతున్నామని, తక్షణమే నిధులు మంజూరు చేసి రోడ్డును అభివృద్ధి చేయాలని కోరారు. దీంతో ఆమె స్పందించి, సంబంధించిన అధికారులతో మాట్లాడి నిధులు మంజూరు చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ, రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి చేస్తానని తెలిపారు. అభివృద్ధి విషయంలో ఎవ్వరు కూడా రాజకీయం చేయవద్దని కోరారు. ప్రభుత్వంతో పోరాడి నిధులు తీసుకవస్తానని చెప్పారు. అభివృద్ధే లక్ష్యంగా పనిస్తానని తెలిపారు. కార్యక్రమంలో పలువురు బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



సబితా ఇంద్రా రెడ్డికి వినతి పత్రం అందజేస్తున్న మాజీ సర్పంచ్ జంగయ్య, గ్రామస్తులు

## పార్థివాడలో డ్రైనేజీ వ్యవస్థ ఆధునీకరణకు కృషి: ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి



వనస్థలిపురం డివిజన్ పార్థివాడ బస్తీలో స్థానికులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి



దేవస్థానం ఆర్చి నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, కటికరెడ్డి అరవింద్ రెడ్డి, తదితరులు

వనస్థలిపురం, ఏప్రిల్ 18: వనస్థలిపురం డివిజన్లోని పార్థివాడ కాలనీలో డ్రైనేజీ వ్యవస్థను ఆధునీకరించేందుకు కృషి చేస్తానని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు. శనివారం ఆ కాలనీలో ఎమ్మెల్యే పర్యటించారు. ఈ సందర్భంగా బస్తీ వాసులు తమ కాలనీలో ఉన్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, డ్రైనేజీ విషయంలో ఎవరు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు, ఇక్కడి నుంచి పైప్ లైన్ తీసుకువెళ్లి కృష్ణా నగర్ దగ్గర ఉన్న ట్రంక్ లైన్ కు లింక్ చేసి శాశ్వత పరిష్కారం చేస్తామన్నారు. ప్రతి కాలనీలో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నామని, కాలనీ వాసులు తమ దృష్టికి తీసుకువచ్చిన అన్ని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జిట్టా రాజశేఖర్ రెడ్డి, బీఆర్ఎస్ వనస్థలిపురం డివిజన్ అధ్యక్షుడు చింతల రవికుమార్, కాలనీ అధ్యక్షుడు శక్తి కిషోర్, బబ్లు అజయ్, రాజ్‌కిరణ్, మహేష్, లోకేష్, తదితరులు పాల్గొన్నారు.

### లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ముఖద్వారానికి శంకుస్థాపన

వనస్థలిపురం: బీఎన్ రెడ్డి నగర్ డివిజన్ శ్రీకృష్ణ దేవరాయనగర్ లో ఉన్న లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ముఖ ద్వారానికి ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు కటికరెడ్డి అరవింద్ రెడ్డి తన స్వంత నిధులతో ఈ ముఖ ద్వారాన్ని నిర్మిస్తున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతనతో ఉండాలన్నారు. సొంత నిధులతో ఆలయ ముఖద్వారాన్ని నిర్మిస్తున్న అరవింద్ రెడ్డిని అభినందించారు. ఈ కార్యక్రమంలో టెంపుల్ చైర్మన్ సోమిరెడ్డి, కన్వీనర్ వెంకటేశ్వర్ రావు, సెక్రటరీ జానకిరామరావు, శ్రీకృష్ణ దేవరాయనగర్ కాలనీ కన్వీనర్ పుల్లా రెడ్డి, గౌరవ అధ్యక్షులు అమరేందర్ రెడ్డి, రఘురామ్ నేత, సెక్రటరీ సుధాకర్ రెడ్డి, బీ ఏన్ రెడ్డి నగర్ కాలనీ అధ్యక్షుడు పురుషోత్తం రెడ్డి, సెక్రటరీ ధనరాజ్, శ్రీరామ్ నగర్ కాలనీ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, వైదేహినగర్ నార్త్ కాలనీ అధ్యక్షుడు పోగుల రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

## 'చలో వరంగల్' విజయవంతం చేద్దాం



మహేశ్వరం మండల కేంద్రంలో 'చలో వరంగల్' పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న బీఆర్ఎస్ నేతలు

బడంగ్‌పేట్, ఏప్రిల్ 19: గులాబీ జెండాతో ఈ నెల 27న జరిగే బీఆర్ఎస్ రజితోత్సవ వేడుకలకు భారీగా తరలి రావాలని మహేశ్వరం మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రాజు నాయక్ పిలుపునిచ్చారు. మహేశ్వరం మండల కేంద్రంలో బీఆర్ఎస్ ముఖ్య నేతలతో సమావేశం నిర్వహించారు. 27న( ఆదివారం) వరంగల్ లో జరిగే రజతోత్సవ సభ ను విజయవంతం చేయాలని ఆయన కోరారు. చలో వరంగల్ పోస్టర్ ను ఆవిష్కరించారు. 27 వ తేదీ ఉదయం ప్రతి గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ జండా ఆవిష్కరణ చేసుకొని, వరంగల్ సభకు బయలు దేరతామన్నారు. ఉదయం 9.00 గంటల వరకు మహేశ్వరం మండల కేంద్రానికి చేరుకొని ర్యాలీగా బయలుదేరుతామన్నారు. గులాబీ జెండాలను పట్టుకొని వెళ్లాలన్నారు. సభకు రావడానికి ప్రజలు ఉత్సాహంగా ఉన్నారని రాజు నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వర్కల యాదగిరి గౌడ్, చైర్మన్ ఎం.పాండు యాదవ్, హనుమగల్ల చంద్రయ్య, కరోల్లా చంద్రయ్య, వెంకటేశ్వర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, రాయపా మునుగుపాటి నవీన్, సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామ శాఖ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు పోషకాహారం తీసుకోవాలి

సైదాబాద్, ఏప్రిల్ 19: గర్భిణీలు పోషకాహారం తీసుకొని ఆరోగ్యవంతమైన శిశువులకు జన్మనివ్వాలని సైదాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొత్తకాపు అరుణరవీందర్ రెడ్డి అన్నారు. పూసలబస్తీ మూడు గుళ్ల వద్ద ఉన్న అంగన్వాడీ కేంద్రంలో గర్భిణులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, గర్భిణులు బలవర్ధకమైన ఆహారాన్ని తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ మేనేజర్ పావని, సూపర్వైజర్ పార్వతీ, అంగన్‌వాడీ ఉపాధ్యాయురాలు శ్రీలత, బస్తీ మహిళలు, తదితరులు పాల్గొన్నారు.




## 'అభివృద్ధే లక్ష్యంగా పనిచేయాలి'

వనస్థలిపురం, ఏప్రిల్ 19 : రాజకీయాలకు అతీతంగా అభివృద్ధే లక్ష్యంగా పనిచేయాలని, అభివృద్ధిలో రాజకీయాన్ని చూపించడం సరికాదని బీఎన్‌రెడ్డి నగర్ డివిజన్ కార్పొరేటర్ మధు లచ్చిరెడ్డి, బీజేపీ అర్బన్ జిల్లా అధ్యక్షుడు వనిపల్లి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం సచివాలయ నగర్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. శివారు కాలనీలో డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణానికి తాము నిరంతరం కృషి చేస్తున్నామన్నారు. హయత్ నగర్ డివిజన్ కు అవుట్ లెట్ కలపడానికి అవకాశం ఉన్నందున వెంటనే దానిని చేపట్టాలని అధికారులకు సూచించామని తెలిపారు. అక్రమ నిర్మాణాలు ప్రోత్సహించారని ఎమ్మెల్యే విమర్శించడం సరికాదన్నారు. వాటిని కూల్చివేయాలని గతంలోనే తాను అధికారులకు ఫిర్యాదు చేసినట్టు కార్పొరేటర్ తెలిపారు. రాచకాల్వపై కబ్జాలు తొలగించేందుకు ఇప్పటికైనా సిద్ధమని ఆయన పేర్కొన్నారు. డివిజన్ ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నానని, తనపై వ్యక్తిగత ఆరోపణలు చేయడం ఎమ్మెల్యే స్థాయికి సరికాదని సూచించారు. ఈ సమావేశంలో కార్పొరేటర్లు వంగా మధుసూదన్ రెడ్డి, కళ్లెం నవజీవన్ రెడ్డి, కొప్పుల నరసింహారెడ్డి, బద్దం ప్రేమ్ మహేందర్ రెడ్డి, నాయి కోటి పవన్ కుమార్, నాయకులు దామోదర్ రెడ్డి, చిత్తరంజన్, శశికాంత్, గౌరీ శంకర్, జగన్మోహనాచారి పాల్గొన్నారు.

## నేడు మాజీ మంత్రి హరీశ్‌రావు రాక

**పోచారం,ఏప్రిల్19:** పోచారం మున్సిపాలిటీ పోచారం గ్రామానికి ఈనెల 20న మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు రానున్నారు. గ్రామంలో నూతనంగా నిర్మించిన రేణుకా ఎల్లమ్మ ఆలయ ప్రారంభం,విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం లో హరీశ్‌రావు పాల్గొంటారని పోచారం బీఆర్ఎస్ అధ్యక్షుడు మం దాడి సురేందర్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ ఎమ్మె ల్యే చామకూర మల్లారెడ్డి తదితరులు పాల్గొంటారని అన్నారు. మున్సిపాలిటీకి చెందిన బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని పార్టీ అధ్యక్షుడు సురేందర్‌రెడ్డి కోరారు.

## రజతోత్సవ సభను విజయవంతం చేస్తాం

**మల్కాజిగిరి ఏప్రిల్ 17:** బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభను విజయవంతం చేస్తామని మల్కాజిగిరి డివిజన్ మాజీ కార్పొరేటర్ జగదీశ్ గౌడ్ అన్నారు. శనివారం మల్కాజిగిరి డివిజన్ పార్టీ నాయకుల సమావేశంలో వరంగల్‌లో జరిగే రజతోత్సవ సభపోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ జగదీశ్ గౌడ్ మాట్లాడుతూ పెద్ద ఎత్తున నాయకులు కార్యకర్తలు తరలి వచ్చి రజతోత్సవ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ పార్టీ ప్రజల సంక్షేమానికి కృషి చేసిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన వాగ్ధానాలను నెరవేర్చడంలో విఫలమైందన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణ, నీలం సతీశ్, గణేశ్,బాబు పటేల్, జనార్ధన్, శ్రీనివాస్, కోటేశ్, సుధాకర్,నవీన్,హరి కోటేశ్వర్, సంకురి సాయి, జ్ఞానేశ్, రజిని గౌడ్, వేణు యాదవ్, రవీందర్, పంజా శ్రీకాంత్, బంటి, శ్రీధర్ గౌడ్, కుమర్,లింగం, సత్యనారాయణ, సాయి, నవనీత, లావణ్య, రాజేశ్ గౌడ్, శ్రవణ్ యాదవ్, సురేశ్, విఠల్, ఉదయ్‌బాబు,మధు గౌడ్, నక్క సూరి, రాజు పాల్గొన్నారు.




మల్కాజిగిరి డివిజన్ బీఆర్ఎస్ సమావేశంలో రజతోత్సవ సభ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న మాజీ కార్పొరేటర్ జగదీషగౌడ్

# మార్చి నెల జీతాలు ఇంకా ఇవ్వలేదు..

**జీహెచ్ఎంసీ ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు**


ఎల్బీనగర్, ఏప్రిల్ 19: మార్చి నెల జీతాలు నెల రోజులు గడుస్తున్నా ఇంకా జీతాలు ఇవ్వలేదని, చనిపోయిన, లాంగ్ ఆబ్సెంట్, అనారోగ్యం కారణం వల్ల డ్యూటీకి రాని వారి స్థానంలో వాళ్ల కుటుంబ సభ్యుల నియమించాలని శనివారం జీహెచ్ఎంసీ ఎల్బీనగర్ జాయింట్ జోనల్ కమిషనర్‌ను జీహెచ్ఎంసీ ఎంప్లాయీస్ యూనియన్ రంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన సీఐటీయూ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. చంద్రమోహన్, జీహెచ్ఎంసీ ఎంప్లాయీస్ యూనియన్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఆలేటి ఎల్లయ్య మాట్లాడుతూ, మార్చి నెల జీతాలు ఇంతవరకు ఇవ్వకపోవడం దారుణమమన్నారు. 60 సంవత్సరాలు పైబడిన ఆరోగ్య సమస్య ఉన్న, మరణించిన కార్మిక కుటుంబాలలో ఒక్కరికి ఉద్యోగం ఇవ్వాలని నిబంధనలలో ఉన్నా జోనల్ కమిషనర్ ఎందుకు నియమించటలేదో సమాధానం కార్మికుల చెప్పాల్సిన బాధ్యత ఉందన్నారు. జీహెచ్ఎంసీ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని. కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని. జీహెచ్ఎంసీ కార్మికులకు హెల్త్ ఇన్సూరెన్స్ ఎనిమిది లక్షల నుండి 25 లక్షలకు పెంచాలని. మరణించిన కార్మికులకు మట్టి ఖర్చు 30,000 వేలు ఇవ్వాలని. ఐదు సంవత్సరాలు గడుస్తున్నా కార్మికులకు కిట్టు ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అర్హులైన కార్మికులకు గుర్తించి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని. లేదా ఎల్బీనగర్ నియోజకవర్గం లో ఖాళీగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను అర్హులైన కార్మిక కుటుంబాలను గుర్తించి ఇవ్వాలన్నారు. సమస్యలు పరిష్కరించకుంటే నియోజకవర్గం లో ఉన్న మున్సిపల్ కార్మికులందరిని సమీకరించి ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ ఎంప్లాయిస్ యూనియన్ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి ఈ. శ్రీనివాస్, సుక్కమ్మ, ఎల్లమ్మ, జంగయ్య, గోపి, కృష్ణ, అంజమ్మ, లక్ష్మీదేవి, శాంతమ్మ, తదితరులు పాల్గొన్నారు



ఎల్బీనగర్ జాయింట్ కమిషనర్‌కు వినతి పత్రం అందజేస్తున్న జీహెచ్ఎంసీ ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు

# మలక్ పేటలో 'రన్ ఫర్ జీసస్' ర్యాలీ

మలక్ పేట, ఏప్రిల్ 19: ఏసుప్రభు మరణించి తిరిగి పునరుత్థానుడైన రోజు ఈస్టర్ ను పురస్కరించుకొని క్రైస్తవులు మలక్‌పేటలో శనివారం రన్ ఫర్ జీసస్ ర్యాలీని నిర్వహించారు. నిర్వహణ కమిటీ అధ్యక్షుడు పాస్టర్ బిషప్ తిమోతి కొల్లబత్తుల జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. దిల్ సుఖ నగర్ లోని బాప్టిస్ట్ చర్చి నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ మూసారాంబాగ్ చౌరస్తా, మలక్ పేట డి మార్ట్, నల్గొండ చౌరస్తా, మలక్ పేట ఫైర్ స్టేషన్, అక్బర్ చౌరస్తా, హోరేబు చర్చి, బి బ్లాక్, ఆస్మాన్ ఘడ్ రాక్ చర్చి వరకు కొనసాగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఏసుప్రభు చూపిన ప్రేమ, దయ, క్షమాపణ గుణం ఇతరుల పట్ల కలిగి ఉండాలని అన్నారు. క్రైస్తవ సమాజం ఐక్యతను బలపరిచేలా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ ప్రధాన కార్యదర్శి సాల్మన్ రాజ్, కోశాధికారి కేపీ సామెల్, పాస్టర్లు మెన్నో జోయల్, శాంతి, క్రిస్టోఫర్, క్రైస్తవ సంఘాల నాయకులు శ్రీధర్ రాజు, నవీన్, మోజేష్ ,తదితరులు పాల్గొన్నారు.



ఈస్టర్ ను పురస్కరించుకొని మలక్ పేటలో రన్ ఫర్ జీసస్ ర్యాలీని ప్రారంభిస్తున్న నిర్వహణ కమిటీ అధ్యక్షుడు పాస్టర్ బిషప్ తిమోతి కొల్లబత్తుల

## బంద్ పాటించిన దస్తావేజులేఖరులు

రామంతాపూర్,ఏప్రిల్19: స్లాట్ బుకింగ్ విధానాన్ని వ్యతిరే కిస్తూ తెలంగాణ డాక్యుమెంట్ రైటర్స్ ఫెడరేషన్ ఇచ్చిన పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా పలు ఎస్ఆర్ఓ కార్యాలయాల వద్ద దస్తా వేజు లేఖరులు బంద్ పాటించారు.ఈ సందర్భంగా శనివారం ఉప్పల్‌సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం శనివారం వద్ద బంద్ పాటించారు. టీడీడబ్ల్యూఎఫ్ రాష్ట్ర అధ్యకులు జన్వాల్ శ్రీనివాస్ కుమా ర్, ఉపాధ్యక్షులు సూరిశెట్టి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ఊట్కూ రి రామకృష్ణ గౌడ్‌లు బంద్ కొనసాగుతున్న పలు ప్రాంతాలను సందర్శించి దస్తావేజు లేఖరులకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దశాబ్ద కాలంగా ఉద్యోగాలు దొరక్క స్వయం ఉపాధిగా తాము డాక్యుమెంట్ ప్రిపరేషన్ సెంటర్లు నడుపుతూ జీవనం సాగిస్తుంటే అది ఓర్వలేని రాష్ట్ర ప్రభుత్వం ఈస్లాట్ బుకింగ్ విధానం ప్రవేశ పెట్టి తమ బతుకులు రోడ్డున పడేసేందుకు ప్రయత్నిస్తుందని వారు వాపోయారు. ఒకవేళ స్లాట్ బుకింగ్ విధానం అమలైతే పనులు లేక రాష్ట్ర వ్యాప్తంగా లక్షల మంది బతుకులు రోడ్డున పడతాయన్నారు. ఇప్పటికైనా తమ సేవలను గుర్తించి తమకు లైసెన్స్‌ల ద్వారా గుర్తింపు ఇవ్వాలని వారు కోరారు. ఈ బంద్‌లో ఉప్పల్ సీనియ ర్ దస్తావేజు లేఖరులు నాయకులు రంగ నందీశ్వర్ గౌడ్, మొ త్కూరి అరవింద్ శర్మ, పూజల ప్రభాకర్, జగదీశ్ లాల్, నాయిని శ్రీకాంత్ రెడ్డి, సుభాష్, సాయి,శేషు, బండారి కృష్ణ పాల్గొన్నారు.

# చైన్ స్నాచర్ అరెస్టు

### 23 గ్రాముల గొలుసు, యాక్టివా బైక్ స్వాధీనం

ఎల్బీనగర్, ఏప్రిల్ 19: చైతన్యపురి పోలీసులు గొలుసు దొంగతనాలు చేసే ఒక నేరస్థుడిని అరెస్టు చేసి, 23 గ్రాముల బంగారు గొలుసు, యాక్టివా బైక్ ను స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మన్సూరాబాద్ సాయి సప్తగిరి కాలనీకి చెందిన గుంటి సూర్య శివ (36) ఏప్రిల్ 16 న రాత్రి ఏడు గంటల 15 నిమిషాలకు ఈస్ట్ యాదవ నగర్, రోడ్ నెంబర్ 9 లో నివసించే సామ్రాజ్యం పార్క్ లో వాకింగ్‌చేసి ఇంటికి తిరిగి వెళ్లే సమయంలో స్కూటీపై వచ్చి దుండగుడు ఆమె మెడలోని రెండున్నర తులాల పుస్తెలతాడును లాకుని పారిపోయ్యాడు. బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. చైతన్యపురి క్రైమ్ సిబ్బంది సీసీ ఫుటేజ్ ఆధారంగా నిందితుడిని అరెస్ట్ చేసి 23 గ్రాముల పుస్తెలతాడు, యాక్టివాను స్వాధీనం చేసుకుని, నిందితుడిని రిమాండ్ కు తరలించారు.

## 9స్వీట్ షాప్ వారిని బెదిర్చినందుకే..

**ఇద్దరు యూట్యూబర్ల అరెస్టు**

ఎల్బీనగర్, ఏప్రిల్ 19: స్వీట్ షాప్ వారిని బెది రించి డబ్బులు గుంజేందుకు యత్నించిన ఇద్దరు యూట్యూబర్ లను సరూర్ నగర్ పోలీసులు అరెస్ట్ చేశారు. సీఐ సాయిరెడ్డి కథనం ప్రకారం సరూర్ నగర్ పోలీస్ స్టేషన పరిధి లో శుక్రవారం మధ్యాహ్నం సమయంలో వెంకటేశ్వర కాలనీ రోడ్డు నంబర్–15 గల శ్రీ బాలాజీ మిఠాయి బండార్ అనే షాప్ వద్దకు ఇద్దరు కస్టమర్ లు వచ్చి స్వీట్ కొనుకొని తింటూ కొద్ది సమయానికి ఆ స్వీట్ నందు ఒక ఎండిన రొయ్యను చూపించి వాంతులు చేసుకున్నారు. ఆ ఇద్దరు వ్యక్తులు షాప్ యాజమాన్యంతో ప్రెస్ రిపోర్టర్‌లమని తెలిపి డబ్బులు ఇవ్వాలని, లేకపోతే వారి ఆ షాప్ గురించి సోషల్ మీడియా లో పెడతామని బెదిరించారు. స్వీట్ షాప్ యాజమాన్యం పోలీస్ వారికి ఫోన్ చేయగా అక్కడ నుండి పారిపోవడంతో, ఆ యాజమని సరూర్ నగర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి, ఆ వ్యక్తులను (చిర్రా కోటేష్, వడ్లకొండ నరేష్) పట్టుకొని విచారించగా, నేరం అంగీకరించారు. ఇంకా వేరే స్వీట్ షాప్ లలో, ఇతర తిను బండరాల షాప్‌లలో ఇలా చేశారేమో అనే కోణంలో సరూర్‌నగర్ పోలీస్ దర్యాప్తు చేస్తున్నారు.



యూట్యూబర్లను అరెస్టు చేసిన సరూర్‌నగర్ పోలీసులు

## రత్న కాలనీ ఫేస్-2 అసోసియేషన్ ఎన్నిక

ఆర్కే పురం, ఏప్రిల్ 19 : కుంట్లూర్ రత్న కాలనీ ఫేస్ –2 అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా అన్నాలకు నరసింహ, ఉపాధ్యక్షుడిగా కంబాలపల్లి రవీందర్, ప్రధాన కార్యదర్శిగా కుక్కల బాలస్వామి, కోశాధికారిగా మండోజి మాధవాచారి, జాయింట్ సెక్రటరీగా వి. అమరేందర్ రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీగా జి. బాలాజీ, కమిటీ సభ్యులుగా కె. కురుమన్న, ఏ. ఎస్. రావు, చొప్పరి చంద్రయ్య, మూల సంతోష్, కోటేష్, వెంకటేష్, యాదయ్య, విజయ శేఖర్, నల్లంకి లింగస్వామి, సలహాదారులుగా కొల్ల సుబ్బారావు, గంజి దుర్గాప్రసాద్, కొత్తూరు నవీన్ కుమార్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన కమిటీ ప్రతినిధులు మాట్లాడుతూ, కాలనీ అభివృద్ధికి తమ శాయశక్తుల కృషి చేస్తామని తెలిపారు. తమ మీద నమ్మకంతో తమను ఎన్నుకున్న కాలనీ ప్రజల నమ్మకాన్ని వమ్ము కాకుండా కాలనీ వాసులకు అందుబాటులో ఉంటూ సమస్యలు లేని కాలనీగా తీర్చిదిద్దేందుకు పాటుపడతామన్నారు. తమ ఎన్నికకు సహకరించిన కాలనీవాసులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## చలివేంద్రం ప్రారంభం



ఇన్ఫర్మేషన్ కాలనీ చౌరస్తాలో చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న కార్పొరేటర్ నవజీవన్ రెడ్డి

హయత్ నగర్, ఏప్రిల్ 19 : వేసవికాలం దృష్ట్యా ప్రజల దాహార్తిని తీర్చడానికి చలివేంద్రాలు ఏర్పాటు చేసుకోవాలని హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి అన్నారు. శనివారం హయత్ నగర్ డివిజన్ లోని ఇన్ఫర్మేషన్ కాలనీలో స్థానిక కార్పొరేటర్ తండ్రి కళ్లెం పెంటా రెడ్డి జ్ఞాపకార్థం అఖిలేష్ రెడ్డి, అతడి స్నేహితులు చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ నవజీవన్ రెడ్డి మాట్లాడుతూ, వేసవికాలం దృష్టిలో పెట్టుకుని డివిజన్ పరిధిలోని ఆయా కాలనీలలో చలివేంద్రాలు ఏర్పాటు చేసుకోవడం సంతోషకరమని తెలిపారు. ఇన్ఫర్మేషన్ కాలనీ వద్ద చలివేంద్రాన్ని ఏర్పాటు చేసిన అఖిలేష్ రెడ్డి, అతడి స్నేహితులను అభినందించి శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రణవ్, మల్లేష్, ఖాజా, నాగ గౌడ్, చరణ్ గౌడ్, బాలు నాయక్, శంకర్ పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీ బహిరంగ సభకు భారీగా తరలి రావాలి

సైదాబాద్, ఏప్రిల్ 19: బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు లక్షలాది మంది తరలివచ్చి జయప్రదం చేయాలని బీఆర్ఎస్ పార్టీ అక్బర్ బాగ్ డివిజన్ మాజీ అధ్యక్షుడు మోహన్ రాజు అన్నారు. శనివారం అక్బర్ బాగ్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వానిది ప్రజాపాలన కాదని, రాచరిక పాలన అని అన్నారు. రేవంత్ రెడ్డి సర్కార్ అధికారంలోకి వచ్చిన దగ్గర నుంచి ప్రజలను మోసం చేస్తోందని, ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతోందని విమర్శించారు. ఈ నెల 27న వరంగల్ నందు జరిగే రజతోత్సవ బహిరంగ సభను జయప్రదం చేయాలని ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు. అక్బర్ బాగ్ డివిజన్ నుండి వేలాదిగా తరలి సభను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ అక్బర్ బాగ్ డివిజన్ మాజీ ప్రధాన కార్యదర్శి సరిత్ కుమార్, ఎస్సీ సెల్ మాజీ అధ్యక్షుడు అజయ్‌కుమార్, తదితరులు మాట్లాడారు.



మోహన్ రాజ్

## అద్దంకి దయాకర్ దిష్టిబొమ్మ దహనం

కందుకూరు , ఏప్రిల్ 19 : ప్రధానమంత్రి నరేంద్ర మోడీపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ దిష్టి బొమ్మను బీజేపీ నాయకులు దహనం చేశారు. మండల బీజేపీ అధ్యక్షుడు నిన్న అంజిరెడ్డి ఆధ్వర్యంలో హైదరాబాద్–శ్రీశైలం జాతీయ రహదారిపై ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు ఆయన దిష్టి బొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా అంజిరెడ్డి మాట్లాడుతూ, అద్దంకి దయాకర్‌ను ఎమ్మెల్సీ పదవి నుంచి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కృష్ణ గౌడ్, రాజేందర్ రెడ్డి, మల్లారెడ్డి, సత్తయ్య, నరసింహారెడ్డి, సత్యనారాయణరెడ్డి, మల్లేష్, భూమిరెడ్డి, చెన్నారెడ్డి, వెంకటరెడ్డి, రఘునందన్, వరుణ్, వంశీ పాల్గొన్నారు.